ప్రజాశక్తి
శుక్రవారం 3 నవంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కరువుపై అయోమయం

- ఒక్క మండలాన్నీ గుర్తించని ప్రభుత్వం
- మొత్తం విస్తీర్ణంలో 69 శాతం భూముల్లోనే సాగు
- తీవ్ర వర్షాభావం ఉన్న మండలాలనూ ఎంపిక చేయని వైనం
- పంటలేమీ వేయక లక్ష ఎకరాలు ఖాళీ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

కరువు మండలాల ప్రకటనలో జిల్లాలోఒక్క మండలాన్ని కూడా ప్రభుత్వం గుర్తించలేదు. కొన్ని జిల్లాల్లో ఒకటి రెండు మండలాలను గుర్తించినా గుంటూరు జిల్లాల్లో కరువు పరిస్థితులను పట్టించుకోలేదు. జిల్లాలో ఈ ఏడాది వర్షాలు కొంత వరకు మెరుగ్గా ఉన్నా అవసరమైనప్పుడు కురవకపోవడం, ఎక్కువ కాలం వేడిగాలులు ఉండటం, ఖరీఫ్ ముగిసే సమయంలో వర్షాలు కురవడం వల్ల మొత్తం సాగు విస్తీర్ణంలో కేవలం 69 శాతం భూముల్లోనే పంటలు వేశారు. మొత్తం 3.38 లక్షల ఎకరాలకు గాను 2.38 లక్షల ఎకరాల్లోనే సాగు అయింది. దాదాపు లక్ష ఎకరాల్లో ఏ పంటా వేయకుండా ఖాళీగా భూములు ఉన్నాయి.

అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం 75 శాతం కంటే తక్కువ విస్తీర్ణంలో సేద్యం జరిగితే కరువుగా గుర్తించవచ్చు. అలాగే వర్షపాతం 50

కాకుమాను మండలం రేటూరులో నెర్రెలిచ్చిన వరిపొలం

శాతం కంటే తక్కువుగా ఉన్నా కరువు మండలాలుగా ప్రకటించే అవకాశం ఉంది. కానీ ఖరీఫ్ సీజన్‌లో మొత్తం నాలుగు నెలల కాలంలో 50 శాతం కన్నా ఎక్కువగా వర్షపాతం నమోదైందనే కారణంగా పలు మండలాలను పరిగణలోకి తీసుకోలేదని తెలిసింది. కానీ కనీసం 50 శాతం కంటే తక్కువ విస్తీర్ణంలో సాగైన మండలాలను కరువు మండలాలుగా పరిగణలోకి తీసుకోవడంపై అధికారులు కూడా మౌనం వహిస్తున్నారు. ప్రధానంగా పత్తిపాడులో 37 శాతం, వట్టిచెరకూరులో 44, పెదనందిపాడులో 29, మేడికొండూరులో 55, ఫిరంగిపురంలో 58 శాతం మాత్రమే సాగైంది. వీటితో పాటు గుంటూరు పశ్చిమ, గుంటూరు తూర్పు, తుళ్లూరు. తాడేపల్లి, తాడికొండ మండలాల్లో 75 శాతం కంటే తక్కువ విస్తీర్ణంలో సాగైనట్లు 2లో

స్వాధీనం చేసుకున్న బియ్యంలోడు లారీ వద్ద అధికారులు

గుజరాత్‌కు తరలుతున్న బియ్యం స్వాధీనం

చేబ్రోలు వద్ద 350 క్వింటాళ్లను పట్టుకున్న అధికారులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

బాపట్ల జిల్లా చుండూరు నుంచి గుంటూరు మీదుగా గుజరాత్‌కు తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్సు అధికారులు చేబ్రోలు వద్ద గురువారం స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్‌కు తీసుకువెళ్తున్న 700 బస్తాల బియ్యంను చేబ్రోలు విఘ్నేశ్వర సినిమా హాలు వద్ద అధికారులు పట్టుకున్నారు. లారీ డ్రైవర్ ధీరజ్‌ను విచారించగా చుండూరులోని పద్మశ్రీ రైస్ మిల్లులో 700 బస్తాల బియ్యం లోడ్ చేసుకున్నట్లు చెప్పాడు. ంషన్ బియ్యం వ్యాపారి మేడికొండ రవికుమార్ ఈ సరుకు పంపుతున్నట్లు విజిలెన్సు అధికారులు తెలిపారు. బస్తాకు 50 కిలోల చొప్పున 350 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుని రవికుమార్, ధీరజ్‌లపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. రైసు మిల్లు యజమాని, లారీ యజమానిపైనా కేసు నమోదు చేసినట్టు తెలిపారు. తనిఖీల్లో విజిలెన్సు అధికారులు శ్రీహరిరావు, చేబ్రోలు డిప్యూటీ తహాశీల్దార్ భువనేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

సమవేశంలో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

అమ్మాలంటే అనుమతుండాలి

బాణసంచా విక్రయాలపై సమావేశంలో గుంటూరు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

దీపావళి సందర్భంగా బాణాసంచా ప్రమాదాలు లేకుండా సురక్షితంగా, ప్రశాంతంగా ప్రజలు పండుగను జరుపుకునేందుకు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ ఎం వేణుగోపాల్‌రెడ్డి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ, డిఆర్‌ఓ కె. చంద్రశేఖరరావుతో కలసి బాణసంచా విక్రయాలపై రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్, కమర్షియల్ టాక్స్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, దీపావళి బాణసంచా హోల్ సేల్ దుకాణాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాణసంచా 2లో

నేడు సిపిఎం బహిరంగ సభ సన్నాహక సమావేశం

హాజరుకానున్న బి.వి.రాఘవులు

ప్రజాశక్తి - విజయవాడ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, అసమానతలు లేని అభివృద్ధికి సిపిఎం చేపట్టిన రాష్ట్రవ్యాప్త బస్సు జాతాలతోపాటు ఈనెల 15న విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరి భారీ బహిరంగ సభపై శుక్రవారం సాయంత్రం 6 గంటలకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం 4వ అంతస్తులో ఈ సమావేశం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పాల్గొంటారని తెలిపారు. పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, పుర ప్రముఖులు, పెద్దలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

4,5 లో

గుంటూరు నగరంలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎం.ఎ.చిష్టీ

ప్రజారక్షణ భేరి సభ జయప్రదం కోసం విస్తృత ప్రచారం

తొలిరోజు నుండే ఎమ్మెల్యే నుండి అవమానాలు

- ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ ప్రొటోకాల్ పాటించరు.. ప్రాధాన్యమివ్వరు..
- ఎమ్మెల్యే, జిల్లా నాయకుల దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యం
- నరసరావుపేట మార్కెట్ యార్డు చైర్మన్ పదవికి హనీఫ్ రాజీనామా

8 లో

కరువుపై అయోమయం

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించిన అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు.

ఐదు మండలాలో వర్షపాతం తక్కువగానే ఉన్నా ప్రభుత్వం శాస్త్రీయ దృక్పథంతో అంచనాలు రూపొందించలేదనే విమర్శలు వచ్చాయి. అక్టోబరులో 129.4 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 16.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అయితే వర్షాభావం ఉన్నా డెల్టాలోవరి సాగుకు అవసరమైన మేరకు నీటి సరఫరా అయినట్లు నీటిపారుదల శాఖ అధికారులు ఇచ్చిన నివేదిక వల్ల కరువు మండలాల ప్రకటన జరగలేదని తెలిసింది. వర్షాభావం వల్ల జిల్లాలో పత్తి, మిర్చి పైర్లకు వర్షాభావం వల్ల బెట్టకు వచ్చాయి. మెట్ట ప్రాంతంలోసాగర్ కాల్వలకు నీరు రాకపోవడం వల్ల ఈ పైర్లపరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రధానంగా తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లోని సాగర్ కాల్వలకు చివర ఉన్న దాదాపు 50 గ్రామాల్లో పైర్లు ఎండిపోయే పరిస్థితి కనిపిస్తుంది. 45 వేల ఎకరాల్లో పత్తి, 25 వేల ఎకరాల్లోమిర్చి పైర్లను కాపాడుకునేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. మిర్చికి అధిక పెట్టుబడి పెట్టడం వల్ల మొక్కలను బతికించుకునేందుకు చెరువులు, కుంటల్లో ఉన్న నీటిని కడవలతో తీసుకువచ్చి వినియోగిస్తున్నారు. అక్టోబరులో తుపాన్లు వస్తాయని చాలామంది మెట్ట ప్రాంతంలో పత్తి, మిర్చి, ఇతర పంటలను సాగు చేయగా ఈనెలలో ఇప్పటి వరకు వర్షం లేకపోవడం వల్ల పైర్లను బతికించుకునేందుకు ఎంతో ప్రయాసపడుతున్నారు. జూన్, జులై, సెప్టెంబరులో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువగానే వర్షం కురిసినా ఆగస్టు, అక్టోబరులో కనీస వర్షపాతం లేక రైతులు ఈ ఏడాది ఖరీఫ్ సాగులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అమ్మాలంటే అనుమతుండాలి

(మొదటి పేజీ తరువాయి)

హోల్‌సేల్ దుకాణాలలో, సరుకు నిల్వ చేసే గోడౌన్లలో నిబంధనల ప్రకారం చేపట్టాల్సిన రక్షణ చర్యలపై పలు సూచనలు చేశారు.గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థలతో పాటు తెనాలి, పొన్నూరు పట్టణాల్లో, మండల కేంద్రాల్లో తాత్కాలిక దుకాణాల ఏర్పాటుకు నివాస ప్రాంతాలకు దూరంగా ఉండే ఖాళీ స్థలాలను గుర్తించాలన్నారు. అనధికార బాణసంచా నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, తాత్కాలిక దుకాణాల కోసం ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఆర్‌డిఒకు ఈనెల 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, పండుగకు నాలుగు రోజుల ముందే అనుమతులు మంజూరు చేస్తారని వివరించారు. అనుమతుల జారీకి సింగిల్ విండో విధానంలో దరఖాస్తులు స్వీకరించి, నిబంధనల మేరకు జీఎస్టీ చెల్లింపులకు సంబంధిత అధికారి కూడా అందుబాటులో వుంటారన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రమాదాల నివారణకు విక్రేతలు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలూ కచ్చితంగా పాటించాలన్నారు. అనుమతులు లేని విక్రేతలు రోడ్లపై బాణసంచా విక్రయించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బాణాసంచా విక్రయాలకు ఏర్పాటు చేసే షాపులను లాటరీ పద్ధతిలో కేటాయించాలన్నారు. సమావేశంలో గుంటూరు ఆర్డిఒ పి.శ్రీఖర్, తహశీల్దార్లు శ్రీకాంత్, రవిబాబు, సాంబశివరావు , నగేష్ , డీఎస్పీ బాల సుందరం, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరెడ్డి, తెనాలి మున్సిపల్ కమిషనర్ జశ్వంత్‌రావు పాల్గొన్నారు.

క్యాథలిక్ ఆచారంలో ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-తాడేపల్లి

క్యాథలిక్ ఆచారంలో భాగంగా నులకపేటలో ప్రతిఏటా నవంబర్ 2న జరిపే కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కెసి వర్క్స్ విచారణ గురువులు ఫాదర్ పి.మరియ దాశయ్య, పి.పాపయ్య, వైసిపి పట్టణ అధ్యక్షులు బి.వేణుగోపాలరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ఇ.డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సైకాలజీ విభాగం, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ లు సంయుక్తంగా యూత్ మెంటల్ హెల్త్ అనే అంశంపై ఇంటర్నేషనల్ సెమినార్ ను 2024 ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో నిర్వహిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సెమినార్లో సుమారుగా 10 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సెమినారు సైకాలజిస్టులకు, యువతకు, మానసిక ఆరోగ్యం కోసం పని చేసే ప్రొఫెషనల్స్‌కు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సెమినార్ బ్రోచర్ను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో సైకాలజీ విభాగాధిపతి డాక్టర్ బట్టు నాగరాజు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, సీడిసి డీన్ ప్రొఫెసర్ కే. మధుబాబు, ఓ యస్ డి ప్రొఫెసర్ కే సునీత, స్పందన ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఈద శామ్యూల్ రెడ్డి, సైకాలజీ విభాగం అధ్యాపకులు ప్రొఫెసర్ టిడి. విమల, అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం .వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకం

వర్సిటీలో కారుణ్య నియామకం ద్వారా నేలపాటి కుమార్‌బాబుకు ఉద్యోగం ఇచ్చారు. కుమార్ బాబు తండ్రి నేలపాటి మధుబాబు అకాల మరణంతో వర్సిటీ నియమ నిబంధనల ప్రకారం కారుణ్య నియామకం చేపట్టారు. వీసీ పి.రాజశేఖర్ నియామక పత్రం అందజేశారు.

సిపిఎం అభిమాని సత్యనారాయణ మృతి

ప్రజాశక్తి - తాడేపల్లి

ఉండవల్లిలో అమరారెడ్డి నగర్ నిర్మాణం కొరకు కషి చేసిన సిపిఎం అభిమాని కొండూరు సత్యనారాయణ (88) గురువారం సాయంత్రం అనారోగ్యంతో ఉండవల్లిలోని తనఇంటి వద్ద మృతి చెందారు. ఈయన గతంలో ఉండవల్లి రెండవ వార్డుకు సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి వార్డు అభివృద్ధికికృషి చేశారు. ఉండవల్లి కొండ ప్రాంతంలో అమరారెడ్డి నగర్‌లో పేదలతో ఇళ్లు వేయించి వాటిని నిలబెట్టేందుకు కృషి చేశారు. గ్రామంలో పెత్తందారుల దాడులకు వ్యతిరేకంగా నిలబడ్డారు. ఈయనకు భార్య నలుగురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. సత్యనారాయణ భౌతికకాయాన్ని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి సందర్శించి పూలమాలలేశారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం నాయకులు ఉండవల్లి పార్థసారథి, మునిపల్లి సాంబశివరావు, ఓలేటి చెంచయ్య, ఓలేటి రమేష్, ఆర్‌వి రాఘవయ్య, వల్లభాపురం మస్తాన్‌రావు, రజక వత్తిదారుల సంఘం ఉండవల్లి కార్యదర్శి ఓలేటి శ్రీనివాసరావు నాయకులు కె.వెంకటేశ్వరరావు ఉన్నారు.

సిఎం జగన్ బొమ్మకు టిడిపి మద్యాభిషేకం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా కల్తీ, నాసిరకమైన మద్యం అమ్మి జగన్‌మోహన్‌రెడ్డి రూ.లక్ష కోట్లు దోచుకున్నారని, అయితే చంద్రబాబు హయాంలో మద్యం కుంభకోణం జరిగిందంటూ కేసు పెట్టడం హేయమని టిడిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు వి.శ్రీనివాస్ విమర్శించారు. చంద్రబాబు, కొల్లురవీంద్రపై కేసు నమోదు చేయడాన్ని ఖండిస్తూ జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి అధ్యక్షతన గుంటూరు జిల్లా టిడిపి కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మకు మద్యం బాటిళ్లతో దండ వేసి మద్యాభిషేకరం చేశారు. ఈ సందర్భంగా వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ అడ్డగోలుగా కేసులు, తప్పుడు ఆరోపణలు చేయడం తప్ప సాధించిందేమీ లేదన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని అణచివేయడమే లక్ష్యంగా కొల్లు రవీంద్రపై తప్పుడు కేసు పెట్టారని అన్నారు. అన్నాబత్తుని జయలక్ష్మి మాట్లాడుతూ అధికారంలోకి వస్తే మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తా... ఫైవ్ స్టార్ హోటళ్లకు మాత్రమే పరిమితం చేస్తా.. అని ఎన్నికలకు ముందు చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడా హామీనే విస్మరించారన్నారు. కార్యక్రమంలో ఎం.చినకొండలరావు, యు.పేరయ్య, ఎం.ఈశ్వరరావు, టి.చంద్రశేఖర్, డి.ఏసుబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి

మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై ప్రభుత్వం కక్ష సాధింపుతో వ్యవహరిస్తోందని కౌన్సిలర్ అన్నం పిన్నారావు, బీసీ నాయకులు ఫణిదపు దుర్గ మండిపడ్డారు. టిడిపి కార్యాలయంలో గురువారం వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై ఏదో ఒక వంక చూపించి, కేసులు బనాయించి కక్ష సాధింపులకు దిగుతోందని, దీనిలో భాగంగానే మాజీమంత్రి కొల్లు రవీంద్రను మద్యం కేసులో ఇరికించిందని అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబుపై కూడా తప్పుడు కేసులు బనాయించారని, వైసిపి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతోందని విమర్శించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బి.అరుణ, డి.అనిత, నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, శ్రీను, ఆంజనేయులు, వి.అశోక్, కన్నయ్య పాల్గొన్నారు.

విశ్రాంత ఐఎఎస్ దయాచారికి భార్య వియోగం

ప్రజాశక్తి - తెనాలి

విశ్రాంత ఐఎఎస్ అధికారి పొన్నెకంటి దయాచారి సతీమణి శోభన దయాచారి (70) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. మండలంలోని కొలకలూరులో కరుణానిలయం విద్యాసంస్థల వ్యవస్థాపకులు పొన్నకంటి బెంజిమెన్ మూడో కుమారుడు దయాచారి. ఆయన ఐఎఎస్ అధికారిగా పనిచేసి స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేశారు. ఆయన భార్య శోభన దయాచారి కెనరా బ్యాంక్ ఉద్యోగిగా పనిచేసి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్నారు. గురువారం తెల్లవారుజామున హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని స్వగహంలో మృతి చెందారు. అంత్యక్రియలు శుక్రవారం ఉదయం 9 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

సైకిల్ యాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అనంతపురం నుండి అమరావతికి ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్రలో భాగంగా గుంటూరు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్ఎస్ రాజుకు జిల్లా టిడిపి నాయకలు ఘనస్వాగతం పలికారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, అర్బన్ అధ్యక్షులు డేగల ప్రభాకర్, పశ్చిమ తూర్పు టిడిపి ఇన్‌ఛార్జులు కోవెలమూడి రవీంద్ర, మొహమ్మద్ నసీర్, నిమ్మల శేషయ్య, మద్దిరాల మ్యాని, టిడిపి యువత, ఎస్సీ నాయకులతో కలిసి సంఘీభావం తెలిపారు. ఎంఎస్ రాజుతో కలసి సైకిల్ తొక్కి మద్దతు తెలిపారు.

15న బహిరంగ సభకు తరలిరండి

ప్రజాశక్తి-తాడేపల్లి

అసమానతలు లేని అభివృద్ధి కోసం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు సిపిఎం ఆధ్వర్యంలో విజయవాడలో నవంబర్ 15న జరగనున్న ప్రజారక్షణభేరి ప్రదర్శన, బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి కోరారు. పెనుమాకలో గురువారం జరిగిన ప్రజారక్షణ భేరి ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నాయకులు ఎస్‌కె పీరూసాహెబ్, ఖాదర్‌బాబా, షేక్ కుద్దూస్, ఎం.హనుమంతరావు, బి.సాంబిరెడ్డి పాల్గొన్నారు.

విజేతలతో గుంటూరు డిఆర్‌ఎం, ఇతర రైల్వే అధికారులు

స్కౌట్స్ అండ్ గైడ్స్ ర్యాలీలో గుంటూరు డివిజన్ ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

విజయవాడ రైల్వే స్టేడియంలో గురువారం నిర్వహించిన స్కౌట్స్ అండ్స్ 18వ ర్యాలీలో గుంటూరు రైల్వే డివిజన్‌కు చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ పలు బహుమతులు పొందారు. స్పాట్ పికెల్ తయారీలో 1వ స్థానం, తినటంలో 1వ స్థానం, ఒక నిముషం టాలెంట్ షోలో 3వ స్థానం, డ్రాయింగ్ 2వ స్థానం పొందారు. ఈ సందర్భంగా గుంటూరు డివిజన్‌కు చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాన్ని డిఆర్‌ఎం రామకృష్ణ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-తెనాలి

రోడ్డు ప్రమాదంలో యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని చినరావూరు ప్రాంతానికి చెందిన ఇండ్ల సాయికృష్ణ (19) గురువారం ఉదయం మిత్రుల వద్ద సరదాగా బైక్ తీసుకొని వెళుతూ, రూరల్ గ్రామం పెదరావూరు దాటిన తర్వాత చావలి రోడ్డు మలుపులో ఎలక్ట్రిక్ స్తంభాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్ళిన పోలీసులు, తొలుత గుర్తుతెలియని వ్యక్తిగా భావించారు. సాయంత్రానికి బంధువులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అతివేగంతో స్తంభాన్ని ఢీకొనడంతోనే అతను మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 31,442
మిర్చి ఎగుమతి	: 33,376
మిర్చి నిల్వ	: 10,965

మిర్చి ధరలు

రూపాయలలో

334	11,000 - 23,000
నెం.5	10,000 - 19,500
273	16,500 - 20,500
341	10,500 - 23,000
4884	20,000 -20,000
నాన్ ఎసి	
తేజ	10,000 - 24,500
బడిగి	12,000 - 26,000
దేవనూరు డీలక్స్	15,000 - 22,500
తాలుకాయలు	6,000 -14,500
ఎసి	
334	10,000 - 24,000
నెం.5	15,000 - 15,000
273	19,000 - 19,000
341	13,000 - 21,500
తేజ	10,500 - 24,600
బడిగి	15,000 - 25,000
దేవనూరు డీలక్స్	16,000 - 22,500
తాలుకాయలు	6,500 -13,000

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని రెంటాలలో ఒక ఇంట్లో గురువారం మధ్యాహ్నం క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి నిందితులను అరెస్టు చేశారు. ఇండియా వర్సెస్ శ్రీలంక మ్యాచ్‌కు సంబంధించి గ్రామంలోని శేరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఇంట్లో బెట్టింగ్‌కు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. రాజశేఖర్‌రెడ్డి, గొంటు రవికిరణ్‌రెడ్డిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక ల్యాప్‌టాప్, నాలుగు సెల్ ఫోన్లు, రూ.1,10,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. రవికిరణ్ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డిలు హైదరాబాదులో ఉంటూ పల్నాడు జిల్లా ,చుట్టుపక్కల జిల్లాల్లో సబ్-బుక్కిలు, పంటర్స్‌ని ఏర్పాటు చేసుకుని బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రవికిరణ్ రెడ్డి బుకీగా ఉంటూ, బెంగళూరులో సబ్-బుక్కీలకు యిచ్చాడు. ఈ కేసులో ఇతర సబ్-బుక్కీలను, పంటర్స్ ని గుర్తించాల్సి ఉందని ఈ కేసును సిఐ కారంపూడి, గురజాల డిఎస్‌పి పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.

మాచర్ల పట్టణ సిఐగా పి.శరత్‌బాబు

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల పట్టణ పోలీస్ స్టేషన్ సిఐగా పి.శరత్‌బాబు గురు వారం బాధ్యతలు స్వీకరించారు. శరత్‌బాబును పట్టణానికి చెందిన మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు, పలువురు కౌన్సిలర్లు కలిసి అభినందనలు తెలిపారు. గతంలో సిఐగా పనిచేసిన బాల క్రిష్ణ మాచర్ల నుండి గురజాలకు బదిలీపై వెళ్ళారు. అప్పటి నుండి ఇప్పటి వరకు సిఐ పోస్టు ఇన్‌చార్జీలపై నడిచింది. పట్ట ణంలో ట్రాఫిక్ సమస్య, శాంతి భద్రతలు, చోరీలపై ప్రత్యేక దృష్టి సారించి నూతన సిఐ శరత్‌బాబు పని చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు

3,6,9 తరగతుల విద్యార్థులకు

ఓఎంఆర్ విధానంలో తొలిసారిగా నేడు పరీక్ష

ప్రజాశక్తి-రెంటచింతల

మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో నేడు తొలిసారిగా ఓఎంఆర్ విధానం లో 3,6,9 తరగతుల బాల బాలికలకు 25 పాఠశాలల్లో పరీక్ష నిర్వహించినట్లు ఎంఈవో- 2 శివ నాగేశ్వరరావు తెలిపారు పరీక్ష ఫలితాల ఆధారంగా రాష్ట్రస్థాయిలోనూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఎస్ ఈ ఏ ఏ ఎస్ - 2023 పేరుతో మదింపు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

9 మంది జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణం నిడుబ్రోలు ప్రాంతంలో వంద ఎకరాల చెరువు వద్ద గురువారం గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న 9 మందిని పొన్నూరు అర్బన్ సీఐ ఎండి కాజా అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో వెళ్లి వారిని అరెస్టు చేశారు వారి వద్ద నుండి రూ.15,560 నగదును స్వాధీనం చేసుకుని, వారి పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని సిఐ మహమ్మద్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు.

పోలీసుల అదుపులో జూదరులు

ప్రజాశక్తి-నకరికల్లు

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గుండ్లపల్లిలోని మంచినీటి ట్యాంకు వద్ద పేకాడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేసి 8 మందిని అదుపు తీసుకొని వారి వద్ద నుండి రూ.4,400 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన గుంటూరుజిల్లా, తాడేపల్లి మండలం, చిర్రావూరు గ్రామ కాపురస్తుడు కుర్రా శ్రీరాములు గారి కుమారుడు శ్రీనివాసరావు గారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది :

మా క్లయింటు తన సోదరులతో పాటుగా ది. 21-12-2020 తేదీన గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో నెం. 7378/2020రుగా రిజిష్టరు చేయించిన పార్టీషను దస్తావేజు రీత్యా మా క్లయింటు వాటాకు రాబడిన మంగళగిరి మండలం, రామచంద్రాపురం గ్రామ సర్వే నెం. 50/1 రు బాపతు య.0.87 1/2 సెంట్లు భూమి విషయమై తన పేరిటకు రెవెన్యూ రికార్డులలో నమోదు కొరకు ది. 10-03-2023 తేదీన మంగళగిరి తహశీల్దార్ గారికి అర్జీ దాఖలు చేసియున్నారు. కానీ అడంగలు రికార్డులలో ఎలిశెట్టి రామయ్య అను వ్యక్తిపేరు నమోదు కాబడియున్నదని, సదరు రామయ్య అను వ్యక్తికి సదరు సర్వే నెంబరులో భూమి స్వాధీనానుభవములలో లేదని అతని నివాస వివరములు కూడా తెలియరాలేదని గ్రామ రెవెన్యూ సెక్రటరీగారు ది.23-03-2023 తేదీన రిపోర్టు ఇచ్చియున్నారు. అందు విషయమై మంగళగిరి తహశీల్దార్ గారు ది. 09-10-2023 తేదీన మా క్లయింటుకు నోటీసు జారీ చేసి వెబ్‌ల్యాండ్ నందు అడంగలు రికార్డులలో సర్వే నెం. 50/1 రులో సదరు ఎలిశెట్టి రామయ్య పేరు తొలగించి మా క్లయింటు పేరు నమోదు విషయమై ఎవరికీ క్లెయిమ్‌లు గానీ, అభ్యంతరములుగాని లేవని ధృవీకరణ కొరకు ఆదేశించియున్నారు.

కావున రామచంద్రాపురం గ్రామ సర్వే నెం. 50/1రు బాపతు య.0.87 1/2 సెంట్లు భూమి విషయమై అడంగలు రికార్డులలో ఎలిశెట్టి అనువ్యక్తి పేరు తొలగించి మా క్లయింటు పేరు నమోదు చేయు విషయమై ఎవరికైననూ, ఏ విధమైన క్లయిమ్‌లుగాని, అభ్యంతరములు గాని వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 15 దినములలోగా మాకు గానీ, మా క్లయింటుకుగానీ, మంగళగిరి మండల తహశీల్దార్ గారికి గాని వ్రాతపూర్వకంగా తెలియపరచగలరు. గడువులోగా ఎట్టి క్లెయిమ్‌లు గాని, అభ్యంతరములు గాని రానియెడల మా క్లయింటు పేరు నమోదుకు అవకాశము కలుగునని, గడువు దాటిన పిదప వచ్చు క్లెయిమ్‌లు గాని, అభ్యంతరములు గాని పరిగణనలోనికి రావని యావన్మందికి తెలియజేయడమైనది.

మంగళగిరి.
ది.01-11-2023

లంకా శివరామ్ ప్రసాద్,
లంకా వంశీకృష్ణ,
గద్దె, రవికిరణ్,
అడ్వకేట్స్, మంగళగిరి.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు

ఐ.ఎ. నెం. 122/2023 ఇన్ ఐ.ఏ. నెం. 886/2017
ఇన్ ఓ.యస్.నెం. 184/2002

బిట్వీన్ :
మంచ నాగరాజాకుమారి .... పిటీషనర్
అండ్
లేటు నిమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం వగైరా ... రెస్పాండెంట్‌టు

ఆర్-6 : శ్రీమతి ఆచంశెట్టి మల్లేశ్వరి, భర్త : లేట్ ప్రసాద్, పాటిమీద, చీరాల రోడ్డు, చిలకలూరిపేట టౌన్, చిలకలూరిపేట మండలం, పల్నాడుజిల్లా.

ఆర్-7 : నిమ్మిశెట్టి నాగలక్ష్మి, భర్త : లేట్ వెంకటేశ్వర్లు, డోర్ నెం. 20-3-29, కాయలవారి వీధి, ఆయిల్ బజార్, నరసరావుపేట టౌన్ అండ్ మండలం, పల్నాడుజిల్లా.

పిటీనర్ ఐ.ఎ. నెం.122/2023 నెంబరు పిటీషన్‌ను దావా షెడ్యూల్ దాఖలా ఆస్తిలో 1వ ఐటమ్ ఆస్తిని తొలగిస్తూ ప్రిలిమినరీ డిక్రీ సవరన చేయమని కోరుచూ దాఖలు చేయగా శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం మరియు మీ హాజరు నిమిత్తం ది. 15-11-2023వ తేదీ నిర్ణయించి యున్నారు. మీరు ది. 15-11-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై ఉదహరించిన కోర్టు ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలుపుకోని యెడల పై నెంబర్ పిటీషన్ మీ పరోక్షములో తీర్మానించబడును.

వాయిదా : 15-11-2023 ఇట్లు

శ్రీ శ్రీగిరిరాజు అయ్యప్పరాజు,
పిటీషనరు తరఫు న్యాయవాది,
నరసరావుపేట.
98493 81323

నేడు రెంటచింతలకు ఎంపి విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి - రెంటచింతల

వైసిపికి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి నేడు రెంటచింతలలో పర్యటించనున్నట్లు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సొంటి రెడ్డి నర్సిరెడ్డి తెలిపారు గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సామాజిక సాధికారిక బస్సు యాత్రలో మంత్రులు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు విజయసాయిరెడ్డి పాల్గొంటారన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు రెంటచింతల నుంచి మోటార్ సైకిల్ ర్యాలీని పచ్చ జెండా ఊపి ప్రారంభిస్తారు అన్నారు.

రాయవరం జంక్షన్ నుంచి మాచర్ల వరకు పాదయాత్ర ఉం టుందన్నారు రెంట చింతలలో కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తారన్నారు. సమావేశంలో జగనన్న సురక్ష సారథి పల్నాడు జిల్లా కన్వీనర్ ఉమామహేశ్వర్ రెడ్డి మండల వైసీపీ కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, గొట్టం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

Ph: 08592-233005

ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల మరియు క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘము లిమిటెడ్, భాగ్యనగర్ 1వ లైను- ఒంగోలు.

మహాజన సభ సమావేశము

ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల మరియు క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘము లిమిటెడ్, ఒంగోలు యొక్క మహాజన సభ తేది : 15-11-2023 బుధవారం మధ్యాహ్నం గం. 3-00లకు సంఘ ప్రధాన కార్యాలయము నందు సంఘ అధ్యక్షులు శ్రీ తాటిపర్తి సుబ్బారెడ్డి గారి అధ్యక్షతన జరుగును. కావున మహాజన సభ సభ్యులు అందరూ హాజరు కావలసినదిగా కోరడమైనది

ESWAR COLLEGE OF ENGINEERING
Approved by AICTE, New Delhi & Affiliated to JNTUK Kakinada, AP
KESANUPALLI VILLAGE, NARASARAOPET - 522459 Palnadu Dist, AP
Website: www.eswarcollegeofengg.org, Email: eswarcollegeofengg@gmail.com
Contact: 9963634414, 9885578652
PGECET CODE ESWR

PGECET-2023 SPOT/Category-B ADMISSIONS

Applications are invited from the eligible candidates for M.Tech spot/Category-B admissions in PE & ED, CAD/CAM, DECS and CSE specialization. Application form can be downloaded from the college website www.eswarcollegeofengg.org.

The last date for submission of filled in application form along with copies of relevant certificates@ the office on or before 07-11-2023. Admissions will be done as per the guidelines issued by the AP Government.

Sd/- PRINCIPAL

దేవదాయ ధర్మదాయ శాఖ - ఆంధ్రప్రదేశ్

శ్రీ త్రికోటేశ్వరస్వామి దేవస్థానము - కోటప్పకొండ క్షేత్రము

నరసరావుపేట మండలం, పల్నాడుజిల్లా. ఫోన్ నెం : 08647 - 247133

సీల్డ్ టెండరు ప్రకటన

పల్నాడుజిల్లా, నరసరావుపేట మండలం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానమునకు వ.నెం.1 నుండి 6 ఐటమ్‌లకు 11 నెలల కాలమునకు లైసెన్సు హక్కులు పొందుటకు ఈ దిగువ ఉదహరించిన ఐటములకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి కలిగిన వ్యక్తులు టెండరు షెడ్యూలు దేవస్థానము వద్ద కొనుగోలు చేసి దేవ్థానము వద్ద ఏర్పాటు చేసిన సీల్డు టెండరు బాక్స్ ద్వారా సమర్పించవచ్చును.

సీల్డ్ టెండర్లు ఆఖరుతేది : 12-11-2023
ఉదయం గం॥ 12-00 వరకు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం గం॥ 5-00 లకు తెరవబడును.

వ.నెం.	ఐటమ్ వివరములు	టెండరు ధరావత్తు రూ.	కాలపరిమితి/ నిర్వహించు విధానము
1.	నిత్య అన్నదానమునకు కూరగాయలు వగైరాలుసప్లయ్ చేయుట	5,000/-	01-11-2023 నుండి 30-09-2024 వరకు (11 నెలల కాలము) సీల్డు టెండర్లు ద్వారా
2.	పూలు, పూలమాలలు వగైరాలు సప్లయ్ చేయుట	2,000/-	
3.	షామియానాలు మరియు వంటపాత్రలు సప్లయ్ చేయుట (మహాశివరాత్రి పర్వదినములు మినహాయించి)	2,000/-	
4.	ఎలక్ట్రికల్ డెకరేషన్ చేయుట (మహాశివరాత్రి పర్వదినములు మినహాయించి)	1,000/-	
5.	అన్నదానము ప్రసాదము తయారీ, హోమమునకు (సమిధలు) వంటచెరకు సప్లయ్ చేయుట.	1,000/-	
6.	ముఠా కూలీలు సప్లయ్ చేయుట	1,000/-	
7.	స్వీపర్లను సప్లయ్ చేయుట	1,000/-	
8.	సెక్యూరిటీ గార్డులు సప్లయ్ చేయుట	1,000/-	
9.	ట్యాంకర్ల ద్వారా మంచినీరు సప్లయ్ చేయుట	1,000/-	

కోటప్పకొండ :
ది.1-11-2023

వ్యవస్థాపక ధర్మకర్త మరియు ధర్మకర్తల మండలి

కార్యనిర్వహణాధికారి

ట్యాంకర్ తో పంటకు నీరు పెడుతున్న తీరును పరిశీలిస్తున్న నాయకులు

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఈపూరు

తీవ్ర వర్షాభావ పరిస్థితులతో సాగుచేసిన పంటలు ఎండి పోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని బోడేశంభునివారి పాలెం, కొండ్రముట్లపాలెంకొండ్రముట్ల గ్రామాల్లో సాగునీరు లేక ఎండిన పంటలను సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, అఖిలపక్ష నాయకులతో తో కలిసి గురువారం ఆయన పరిశీలించారు.రైతులు, రైతు కూలీలతో ప్రస్తుత సాగు పరిస్థితులపై ముచ్చటించారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రైతుల సమస్యలపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు గ్రామాలలోని పంట పొలాలలో పర్యటించాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం,సాగర్ జలాశయాలలో తాగునీటికే సరిపడా నీరు లేవని అన్నారు. వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులకు ప్రభుత్వం మార్గ నిర్దేశం చేయాలని చెప్పారు. పల్నాడు జిల్లాలోని 28 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.అనంతరం ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులలో వర్షం నీరు నిల్వ చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులు వలసలు వెళ్లే పరిస్థితులు నెలకొన్నాయని దుయ్యబట్టారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్, ఉలవపూడి రాము,బూదాల శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు మోహన్ చంద్,తెలుగు రైతు సంఘం అధ్యక్షులు ముంద్రు హనుమంతరావు పాల్గొన్నారు.

జెఎన్‌టియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతికి

అసోసియేట్ ప్రొఫెసర్‌గా ప్రమోషన్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట జె ఎన్ టి యూ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగ అధిపతి డాక్టర్ వై.ఎస్. కిషోర్ బాబు కు అసోసియేట్ ప్రొఫెసర్ గా పదోన్నతి లభించినట్లు జేఎన్టీ యూకె యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి వి ఆర్ ప్రసాదరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదోన్నతి పొందిన డాక్టర్ కిషోర్ బాబుకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ శ్రీనివాసరావు ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి అభినందించారు.

'ఇంగ్లీష్'పై ప్రావీణ్యం సంపాదించుకోవాలి

ప్రజాశక్తి-నకరికల్లు

రాష్ట్ర ప్రభుత్వ టెక్స్ట్ బుక్స్ ప్రెస్ డైరెక్టర్ కె.రవీందర్ రెడ్డి గురువారం దేచవరం మోడల్ స్కూల్ ను పరిశీలించారు. అనంతరం 6,7వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతు ఇంగ్లీష్ బాషపై విద్యార్థిలు ఏ విధంగా ప్రావీణ్యం సంపాదించుకోవా లని,బాషా సామర్థ్యత తదితర అంశాలపై సూచనలు చేశారు. తరగతి గదులలో క్లాస్ బుక్స్ సిలబస్ గురించి తెలుసు కున్నారు. ఐఎఫ్‌పి స్మార్ట్ టీవీ వినియోగంపై విద్యార్థులను అడిగి తెలుసుకుని అభినందించారు. అనంతరం అడ్డరోడ్డు లోని ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి 2 ఎం.ఎల్.ఎన్ ప్రసాద్, మండల కోఆర్డినేటర్ బత్తిని మల్లికార్జున పాల్గొన్నారు.

మిర్చికి నీరు.. పత్తికి ధర లేవు..!

సిపిఎం ప్రజా చైతన్య యాత్రకు గ్రామాల్లో వినతుల వెల్లువ

ప్రజాశక్తి- క్రోసూరు

'ఆరుతడులకు నీరు ఇస్తామంటే మీరు వస్తే కదా అని మిర్చి పంట వేసుకున్నాం నీరు రాక పంట ఎండిపోతుంటే కాపాడుకోవడానికి తడికి మూడు నుండి ఐదు వేల రూపాయలు ఎకరాకి ఖర్చు అవుతుంది. గోదావరి పెన్నా నదుల అనుసంధానం కోసం తీసిన బావిలో నీటిని పీసపాడు, ఎర్రబాలెం మైనర్లకు మోటర్ల ద్వారా సరఫరా చేస్తే పంటలు కాపాడుకోవచ్చు. దిగుబడి తగ్గిన పత్తి అమ్ముకుందామంటేరూ.6,000కు అడుగుతున్నారు' అని ఎర్రబాలెం పీసపాడు రైతుల ఆవేదన వ్యక్తం చేశారు.

పెరిగిన విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు కుటుంబాలకు భారమయ్యాయని, రేషన్ షాపుల ద్వారా ఇస్తున్న కందిపప్పు కూడా కరువైందని వాపోయారు. ఎన్నికల అప్పుడు మాత్రమే వచ్చి మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం ఓట్లు వేయండి అని బతిమలాడుతారు, తరువాత తమ ముఖం కూడా చూడని ఎర్రబాలెం మహిళలల ఆవేదన చెందుతున్నారు.

నియోజకవర్గంలో పంటలు కాపాడటానికి స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమీక్ష సమావేశం నిర్వహించి చర్యలు తీసుకోవాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి . రవిబాబు అన్నారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమం ఎర్రబాలెం, పారుపల్లి, పీసపాడు గ్రామాల్లో జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లో వ్యవసాయ కార్మికులు, కూలీలు,మహిళలు,రైతులు తమ సమస్యలను తెలియజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావు, మండల నాయకులు చిలక యేసయ్య,ఏపూరి వెంకటేశ్వర్లు, దగ్గు నటరాజ్,షేక్ ముస్తఫా, అత్తోట వెంకట అప్పారావు

ప్రజా రక్షణ భేరిని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఈపూరు

రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం నాయకులు కె.హనుమంత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో ఈపూరు, బొల్లాపల్లి మండలాల శాఖ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశం అస్తవ్యస్తంగా తయారైందని విమర్శించారు. రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్లు పూర్తికావస్తున్న విభజన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కృష్ణపట్నం, గంగవరం మేజర్ పోర్టులతో పాటు రాష్ట్ర ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ కార్పొరేట్ భజన చేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం కేంద్రంతో కుమ్మక్కై, విద్యుత్ చార్జీలు, స్మార్ట్ మీటర్లు,మోటార్లకు మీటర్ల,ఆస్తి పన్ను,చెత్త పన్ను లాంటి వడ్డింపులతో ప్రజల పై అధిక భారం మోపుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీగా ఉన్న టిడిపి

కేంద్ర ప్రభుత్వ ఆగడాలను ప్రశ్నించకుండా మోడీ నాయకత్వాన్ని సమర్థించటం సబబు కాదని అన్నారు. అధికార వైసిపి,టిడిపి, జనసేన పార్టీలు బిజెపితో కలిసి ఆడు తున్న కపటనాటకానికి తెర

క్రోసూరు మండలంలో..

దించి ప్రమాదంలో పడిన రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం అందరూ కలిసి కట్టుగా నవంబర్ 15న విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరి బహి రంగ సభకు హాజరై జయ ప్రదం చేయాలని కోరారు. ఆయా సమా వేశాల్లో అమరేశం చిన గాలెయ్య, మేడికొండ దేవ సహాయం, ఇతర నాయకులు పాల్గొన్నారు.

డొల్లతనంగా జగన్ హామీలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

జగన్ హామీలు,నవరత్నాలు మొత్తం డొల్లతనంగా ఉన్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు విమర్శించారు. స్థానిక కన్నెగంటి హనుమంతు భవనం నందు సిపిఎం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి సిపిఎం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు సమావేశానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు హాజ రయ్యారు. ఆయన మాట్లాడుతూ పల్నా డు జిల్లాలో 28 మండలాల్లో సరైన వర్షపాతం లేదని ఆరు తోటి పంటలకు నీళ్ల ఇస్తామని చెప్పిన మంత్రి రాంబాబు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో మూడు బస్సు జాతాలు ప్రారంభమవుతు న్నాయని శ్రీకాకుళం, కర్నూలు, ఇచ్చాపురం నుండి బస్సు జాతాలు ప్రారంభ మవుతాయని 30 డిమాండ్లతో రాష్ట్రంలో ప్రచారం చేయను న్నారని తెలిపారు ఈనెల ఏడో తేదీన నరసరావుపేట సత్తెన పల్లిలో జరిగే సిపిఎం బహిరంగ సభలలో పల్నాడు జిల్లా నుంచి సిపిఎం నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.అలాగే ఈ నెల 15వ తేదీన విజయవాడ బహిరంగ సభకు యువతను సమాయత్తం చేసి పెద్ద ఎత్తున

హాజరయ్యేలా చేయాలన్నారు. 30 డిమాండ్లను ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని అన్నారు.పిడుగురాళ్ల సిపిఎం నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 8,9 తేదీల్లో పట్టణంలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తావని,10వ తేదీన గ్రామాల్లో జిబుజాత ఏర్పాటు చేస్తారని అన్నారు. సమావేశంలో దాచేపల్లి సిపిఎం మండల నాయకులు ఎస్ ఆంజనేయులు రాజు,సిపిఎం సీనియర్ నాయకులు కిలారి సాంబయ్య, బుంగనాగేశ్వరరావు,దేవల్ల.భూలక్ష్మి, షేక్ బాబు,దీకొండ.వెంకటేశ్వర్లు,వెంకటరమణ, రామకృష్ణ,కే.సీతారామయ్య,జి.నాగేశ్వరరావు,ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి కోటా సాయికుమార్ పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరిపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం చేపట్టిన ప్రజారక్షణ భేరీ బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు నియో జకవర్గంలోని పలు గ్రామాలలో గురువారం ప్రచారం నిర్వహించారు. సందర్భంగా నరసరావుపేట మండలం పాలపాడులో సిపిఎం జెండాను సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కొమ్ముల నాగేశ్వరంరావు ఆవిష్కరించారు.

అనంతరం సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.శివకుమారి, రొంపిచర్ల మండలం సంతగుడిపాడులో ప్రచార కార్యక్రమంలో ప్రసంగించారు. పాలపాడులో జరిగిన ప్రచార కార్యక్రమంలో విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 3 ప్రాంతాల నుండి బస్సు యాత్రలు ప్రారంభమయ్యాయని ముగింపు సందర్భంగా ఈ నెల 15న విజయవాడలో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. కర్నూలు జిల్లాలో ప్రారంభమైన బస్సు యాత్ర ఈనెల 7న పల్నాడు జిల్లాకు చేరుకుంటుందని నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద, సత్తెనపల్లిలో బహిరంగ సభలు జరుగుతాయన్నారు. 8వ తేదీన చిలకలూరి పేటలో బహిరంగ సభ జరుగుతుందని ఆయా సభలలో

పాలపాడులో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. డి. శివకుమారి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వ విధా నాలను రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరచడం వలన కార్మికులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో కూడా వ్యవసాయ మోటార్లను స్మార్ట్ మీటర్ల ప్రక్రియను వ్యతిరేకిస్తుంటే ఏపిలో ముఖ్యమంత్రి మాత్రం కేంద్ర ప్రభుత్వ విధానాలను తూచా తప్పకుండా అమలు చేసేందుకు పూనుకున్నారని మండిపడ్డారు. ప్రచార కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి.పెద్దిరాజు, కె.రామారావు, బి.నాగేశ్వరరావు, ఎస్. వెంకటేశ్వరరాజు, బి.బాలకోటయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపూరి గోపాలరావు

పల్నాడును కరువు జిల్లాగా ప్రకటించండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పల్నాడు జిల్లాలో సాగునీటి లభ్యత ఆధారంగా కరువు జిల్లాగా ప్రకటించాలని పల్నాడు జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపా లరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు సాగునీరు లేక అల్లాడి జిల్లాలోని 28 మండలాల్లో కరువు విలయతాండవం చేస్తున్నాయని, ప్రభుత్వం ప్రకటించిన 103 కరువు మండలాల్లో పల్నాడు జిల్లాలో ఒక్కటీ లేదని అన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల పల్నాడు జిల్లాలో సుమారు లక్ష హెక్టార్ల భూమి బీడు భూములుగా మారిపోయాయని, జిల్లాలో ఎక్కడ వరి పంట వేసే పరిస్థితి లేదని అన్నారు. సెప్టెంబర్ చివరి నాటికి ఖరీఫ్ సీజన్ ముగుస్తుందని సాగునీరు పరిస్థితి, కరువు పరిస్థితిని అధికారులు నివేదికలు ప్రభు త్వానికి అందజేయడంలో ఎందుకు మేన వేషాలు లెక్కిస్తున్నారని ప్రశ్నించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ 17 మండలాలు కరువు మండలాలుగా ప్రతిపాదించారని మిగిలిన 11 మండలాలు కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పశువులకు తాగు నీరు, పశుగ్రాసం అందించాలని లేకుంటే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పిడుగురాళ్ల మండలం రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు జి.కోటేశ్వరరావు, బి.నాగేశ్వరరావు, దాచేపల్లి రైతు సంఘం నాయకులు కె.సాంబయ్య, డి.వెంకటేశ్వర్లు, ఎం.కాటమరాజు పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరి సభ జయప్రదం కోసం విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-గుంటూరు
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసర్తిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపియం ఆధ్వర్యంలో ఈనెల 15న విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఎ.చిష్టీ పిలుపునిచ్చారు. ప్రజారక్షణ భేరి సభ జయప్రదం కోరుతూ నగరంలో చేపట్టిన ప్రచారం రెండో రోజు కెవిపి కాలనీ, శ్రీనివాసరావుతోట, కృష్ణబాబు కాలనీ, జోసఫ్ నగర్, హౌసింగ్ బోర్డు, సీతమ్మ కాలనీ, ఏటి అగ్రహారం, అంకమ్మనగర్, ఫాతిమాపురం, కోబాల్డ్‌పేట, దేవాపురం ప్రాంతాల్లో కొనసాగించారు. ఈ సందర్భంగా చిష్టీ మాట్లాడుతూ బిజెపి పాలనలో పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని, ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిందన్నారు. ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టిస్తోందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ, ప్రతిపక్షాలు ప్రజా సమస్యలను వదిలేసి వ్యక్తిగత విమర్శలు చేసుకుంటున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, నాయకులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, బి.సత్యనారాయణ, ఆది నికల్సన్, షేక్.ఖాసింవలి, బాషా, ఎ.కల్యాణి, సాంబశివరావు పాల్గొన్నారు.

సమావేవంలో మాట్లాడుతున్న వై.నేతాజి

ప్రజా సమస్యలను రాజకీయ అజెండగా మార్చలనే లక్ష్యంతో నవంబర్ 15న సిపిఎం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి కోరారు. గురువారం నగర భవన నిర్మాణ కార్మిక సంఘం డొంకరోడ్డు జోన్ విస్తృత సమావేశంలో నేతాజి మాట్లాడారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు వంతపాడుతున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యలు వదిలేసి వ్యక్తిగత విమర్శలు చేసుకుంటున్నాయని అన్నారు. పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరుగుదల, విద్యుత్, ఆస్తి పన్ను భారాలు మోపుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా సమస్యలపై సిపిఎం నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశానికి యూనియన్ జోన్ అధ్యక్షులు సీతయ్య అధ్యక్షత వహించగా, నగర ప్రధాన కార్యదర్శి పి.దీవెనరావు, ఖాజా ఖాన్, సత్యనారాయణ, ఎన్.సారధి, బుజ్జి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్
అసమానతలు, అవినీతిలేని రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన విజయవాడలో జరిగే ప్రజారక్షణ బేరి సభను జయప్రదం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు కొలనుకొండలో గురువారం నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ విభజన హామీలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం చేయగా మూడు రాజధానులంటూ వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలేస్తున్నాయని మండిపడ్డారు. ఇప్పటికే సంక్షోభంలో ఉన్న వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టేబెట్టేందుకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. బిజెపి ప్రభుత్వం హయాంలో ఇప్పటికీ అనేకసార్లు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడం వలన నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగాయన్నారు విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి, ట్రూ అప్ ఛార్జీలు పేరుతో ప్రజలపై భారాలు వేశారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం చేపట్టే ఆందోళనల్లో ప్రజలంతా కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డి.వెంకటరెడ్డి, నాయకులు కె.శివనారాయణ, పి.కృష్ణ, శివయ్య, పున్నా పాల్గొన్నారు.

ప్రజాశక్తి తెనాలి
సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 15న విజయవాడలో నిర్వహించే ప్రజారక్షణ భేరి బహిరంగ సభలో తాము పాల్గొంటున్నట్లు డాల్‌మిల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.వెంకటసుబ్బయ్య ప్రకటించారు. స్థానిక చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో షేక్ హుస్సేన్‌వలి అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో వెంకటసుబ్బయ్య మాట్లాడారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం నిర్దేశించిన ప్రణాళిక కచ్చితమైనదని చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటసుబ్బయ్య

ప్రణాళిక అమలు ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, డాల్‌మిల్ వర్కర్స్ యూనియన్ సమిష్టిగా ప్రజారక్షణభేరిలో పాల్గొంటుందని చెప్పారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కె.బాబుప్రసాద్, పి.రంగయ్య, సిహెచ్ స్టాలిన్‌బాబు, కె శ్రీనివాసరావు, విజయశంకర్, బి.రమణా రెడ్డి, బి.ఏడుకొండలు, జె.వెంకట సాయి, కె.వాసురెడ్డి, కె.నరసింహారావు, జె.వెంకటేశ్వరరావు, బి.మాధవరావు, బి.గురవయ్య, సుబ్బారావు, పి.రంగారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణ భేరిని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. విజయవాడలో 15న నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని పాలడుగులో గురువారం కరపత్రాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో డి.ఆంజనేయులు, పి.వెంకటేశ్వర్లు, కాటింకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు
పాలపర్రు, రాజుపాలెం, అన్నవరం, ఉప్పలపాడు, జరుగులవారిపాలెం గ్రామాల్లో సిపిఎం శ్రేణులు కరపత్రాలు పంపిణీతో ప్రచారం చేశారు. మండల కార్యదర్శి డి.రమేష్‌బాబు, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కంటే రంగారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

37వ వర్ధంతి సభలో సిపిఎం నాయకుల ఘన నివాళులు

ప్రజాశక్తి-మంగళగిరి

కంటే రంగారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు అన్నారు. సిపిఎం నాయకులు, మాజీ కౌన్సిలర్ కంటే రంగారావు 37వ వర్ధంతి సభ స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వివి జవహర్లాల్ అధ్యక్ష వహించారు. రాఘవులు మాట్లాడుతూ కంటే రంగారావు మంగళగిరి పట్టణ పరిసర ప్రాంతాల్లో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పని చేశారన్నారు. పట్టణంలో అనేక పేదల కాలనీల నిర్మాణంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని చెప్పారు. భనిర్మాణ కార్మిక సంఘాన్ని నిర్మించి వారి సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పని చేశరన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో ఉన్న పాలకుల విధానాలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయడమే కంటే రంగారావుకు ఘనమైన నివాళి అని చెప్పారు. దేశంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల పేదలు మరింత పేదలుగా మారిపోతున్నారని, అదే విధానాలను రాష్ట్రంలోని ప్రభుత్వమూ అమలు చేస్తోందని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడుతూ కంటే రంగారావు మంగళగిరి పట్టణంలో అనేక ప్రాంతాల్లో పేదలతో ఇళ్లను వేయించి కాలనీలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సభలో సిపిఎం పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ, తాడేపల్లి మండలం కార్యదర్శి డి.వెంకట్‌రెడ్డి, నాయకులు బి.కోటేశ్వరి, ఎం.బాలాజీ, జానీబాషా, టి.శ్రీనివాసరావు, కంటే రంగారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తొలుత సిపిఎం పతాకాన్ని జెవి రాఘవులు ఆవిష్కరించగా రంగారావు చిత్రపటానికి చెంగయ్య, అమరవీరుల స్తూపానికి వివి జవహర్లాల్ పూలమాలలు వేశారు.

మాట్లాడుతున్న జెవి రాఘవులు

శాశ్వత ఆటోనగర్ ఏర్పాటే కార్మికుల కల

ది పొన్నూరు శాశ్వత ఆటోనగర్ సాధన యూనియన్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్ : పొన్నూరులో శాశ్వత ఆటోనగర్ అభివృద్ధి కార్మికుల అందరి లక్ష్యమని పొన్నూరు శాశ్వత ఆటోనగర్ సాధన యూనియన్ అధ్యక్షులు ఎమ్‌డి ఉస్మాన్ మేస్త్రి అన్నారు. ఈ మేరకు బాపట్ల రోడ్డులో యూనియన్ కార్యాలయాన్ని షేక్ సుభాని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఉస్మాన్ మేస్త్రి మాట్లాడుతూ 25 ఏళ్లుగా పొన్నూరులో శాశ్వత ఆటోనగర్ ఏర్పాటు కోసం పోరాడుతున్నామన్నారు. ఆటోనగర్ కార్మికుల కల సాకారమయ్యేదాక ఉద్యమిస్తామని చెప్పారు. 250 మందికి పైగా కార్మికుల కుటుంబాలు మూడు దశాబ్దాలుగా రోడ్లకు ఇరువైపులా వివిధ వృత్తుల్లో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఆటోనగర్ కోసం ప్రభుత్వాలకూ నివేదించామని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి 20 ఎకరాల్లో శాశ్వత ఆటోనగర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎండోమెంట్ భూములు లీజు ప్రాతిపదికపై ఆటోనగర్ ఏర్పాటు ద్వారా కార్మికులకు ప్రయోజనం ఉండదని, భవిష్యత్‌లో సమస్యలు వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో బాబు మేస్త్రి, ఎం.శ్రీను, జిలాని, సిరాజ్, కాలేషా, శ్రీనివాసరావు, బాషా పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల వివరాలను తెలుసుకుంటున్న ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి

పలు నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి - తుళ్లూరు : మండలంలో పలు అభివృద్ధి పనులను పంచాయితీ రాజ్ శాఖకు చెందిన ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి గురువారం పరిశీలించారు. పెదపరిమిలో జగనన్న ఇళ్ళ నిర్మాణాల పురోగతిని పరిశీలించి లబ్ధిదార్లతో మాట్లాడారు. శాఖమూరు, ఐనవోలు, పెదపరిమిలోని రెండు గ్రామ సచివాలయాలను పరిశీలించి అధికారులు, సిబ్బంది ప్రభుత్వ కార్యక్రమాలు ఎలా అమలు చేస్తున్నారో పరిశీలించారు. ఐనవోలులో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. శాఖమూరులో సిసి రోడ్డు నిర్మానాన్ని పరిశీలించారు. ఎంపిడిఓ శివన్నా రాయణ, తహశీల్దార్ కల్యాణి, నాయకులు పాల్గొన్నారు.

సమాన వేతనం అమలు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు : అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని లేనిపక్షంలో అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా జీతాలు పొందుతున్న వారికి క్యాడర్లను బట్టి మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష కోరారు. గురువారం స్థానిక నగరంపాలెంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 114 జీవో ద్వారా కాంట్రాక్టు ఉద్యోగులందరికీ 100 శాతం జీతభత్యాలు చెల్లింపునకు అంగీకరించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకూ సమాన పనికి సమానం ఇచ్చి న్యాయం చేయాలన్నారు.

రీ సర్వే పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలో చేపట్టిన మూడో విడత భూ రీ సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యా లయాన్ని గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. సాధారణ పనులతోపాటు రీ సర్వే పనులు ప్రక్రియపై మండల సర్వేయర్ శ్రీనివాసరావును ప్రశ్నించారు.సిబ్బంది సహకారంతో రీ సర్వే పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.అసైన్డ్ భూములు,ఈ నామ్ భూములు,మ్యూటేషన్ సవరణ,మ్యూటేషన్ బదలాయింపు, భూముల సబ్ డివిజన్, ఎఫ్ ఎల్ ఫిర్యాదులు,కోర్టు కేసులు, జగనన్న పాలవెల్లువ కు సంబంధించిన అంశాలపై ఆరా తీసి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్ అచ్యుత వెంకట సుధాకర్ ను ఆదేశించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థినులు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

నాగార్జునసాగర్ విజయపురి సౌత్ లో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గులకల కళాశాల విద్యార్థినిలు ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో గత నెల 30 నా అమరావతిలో నిర్వహించిన కోకో పోటీల్లో ఆర్. అంజలి భాయ్, ఏ. ఝాన్సీ గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మేరీ మంజుల గురువారం తెలిపారు. అలాగే ఉమ్మడి అనంతపురం జిల్లా చిగిజర్ల లో గత నెల 28 నుంచి 30 వరకు జరిగిన జూడో అండర్-19 పోటీల్లో 38 కేజీల విభాగంలో ఎం. పుష్పలత, సిల్వర్ మెడల్ 63 కేజీల విభాగంలో కే. ప్రియాంక, 70 కేజీల విభాగంలో ఎం. దీపిక బ్రాంచ్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

ప్రతిభ చాటిన విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ నాతాని తదితరులు

ఎఎన్‌యు కబడ్డీ పురుషుల జట్టు ఎంపిక

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

గత రెండు రోజులుగా నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల కబడ్డీ జట్టును గురువారం ఎంపిక చేశారు. కష్ణవేణి డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో గత రెండు రోజుల నుండి యూనివర్సిటీ అంతర్ కళాశాల టోర్నమెంట్ లో భాగంగా విశ్వవిద్యాలయ జట్టును ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంక టేశ్వర్లు గురువారం తెలిపారు. ఆచార్య నాగార్జున యూని వర్సిటీ అంతర్ కళాశాల టోర్నమెంట్ లో భాగంగా ఎంపికైన వివరాలు వెల్లడించారు. కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు బి.ప్రసన్నకుమార్, నాగ ఫణీంద్ర ,వి అరుణ్, జె.అంకాలు, సింగరకొండ పిఎంసిఎ కళాశాలకు చెందిన విద్యార్థులు జి లక్ష్మారెడ్డి, పి.బాలకృష్ణారెడ్డి,పిఎఎస్ కళాశాల పెదనందిపాడు విద్యార్థి వై.నాజర్, రేపల్లె ఏపీ ఆర్ ప్రభుత్వ కళాశాల రేపల్లె జి పవన్ కుమార్, చేబ్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి పి.అనిల్ ప్రసాద్, గుంటూరు నగరం ఎస్ వి ఆర్ ఎం కళాశాల విద్యా ర్థులు జి.సమరసింహారెడ్డి,కె వెంకటేష్, ఎఎన్‌యు బిసిపిఈఎస్ఎస్ విద్యార్థి ధరణి కుమార్ యాదవ్ ఎంపికైనట్లు చెప్పారు.

ఎండుగుంపాలెం ఎస్సీ కాలనీ వాసుల సమస్య పరిష్కరించండి

ప్రజాశక్తి -నాదెండ్ల

మండలంలోని ఎండుగుంపాలెం ఎస్సీ కాలనీ లో ఏర్పాటు చేస్తున్న కొత్త విద్యుత్ లైన్ నివాస గృహాలకు సమీపంలో ఉండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు భయాం దోళనలకు గురవుతున్నారని, మరో మార్గం లో ఈ లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ కలెక్టర్ లోతేటి శివ శంకర్ కు రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.రాధాకృష్ణ పల్నాడు జిల్లా విజ్ఞప్తి చేశారు. గత సోమవారం స్పందన కార్యక్రమంలో ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పిం చానని, అయినా విద్యుత్ అధికారులు విద్యుత్ లైన్ పనులు కొనసాగిస్తూనే ఉన్నారని అన్నారు. ఈ సమస్య పరిష్కారంలో కలెక్టర్ నిర్ణయం తీసుకునే వరకు ఎలాంటి పనులు చేపట్ట వద్దని విద్యుత్ అధికారులను రాధాకృష్ణ కోరారు.

'తప్పుడు కేసులతో టిడిపి నేతలపై వేధింపులు తగదు'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమావేశంలో మాట్లాడుతున్న చదలవాడ అరవిందబాబు

తప్పుడు కేసులతో టీడీపీ నేతల్ని వేధించే వైసిపి పాలనకు చరమగీతం పాడాలని టిడిపి నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ చదలవాడ మాట్లా డుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక ఎక్కడా లేని మద్యం బ్రాండ్ల తీసుకొచ్చారని మద్యం అమ్మకాల్లో "క్యాష్ అండ్ క్యారీ" విధానంతో లక్ష కోట్లు దోచు కున్న జగన్ చంద్రబాబు మద్యంలో అక్రమాలకు పాల్పడ్డారని కేసు పెట్టడం విచిత్రం అన్నారు. కొల్లు రవీంద్ర పై కేసు నమోదు చేయడం బడుగు బల హీన వర్గాలను అణచి వేసే కుట్రలో భాగమే అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్,ఉపాధ్యక్షులు నల్లమేకల వెంకటేశ్వర్లు, రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి జరీనా సుల్తానా, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పాదర్తి రాజేశ్వరి, బిసి సెల్ జిల్లా అధికార ప్రతినిధి కొర్నెపాటి సంజీవ రావు, రైతు నాయకులూ కొల్లి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు తిరుమలకొండ నరసింహారావు పాల్గొన్నారు.

పాఠశాలకు నీటి ట్యాంక్ బహూకరణ

ప్రజాశక్తి- క్రోసూరు

క్రోసూరు జడ్పీహెచ్ స్కూల్ నందు మంచి నీటి ట్యాంక్ పగిలి పోవడంతో స్కూల్ విద్యార్థులు మంచి నీటికి కు ఇబ్బందులు పడుతున్నారని ఆ స్కూల్ ప్రధానోధ్యాయులు,స్పిమ్ స్కూల్ డైరెక్టర్ మక్కెన గోవర్ధనరావు,మేనేజింగ్ డైరెక్టర్ మక్కెన పద్మావతి వాటర్ ట్యాంక్ ను బహుకరించారు.

ఆరుతడి పంటలకైనా నీరివ్వండి

ప్రజాశక్తి-మాచర్ల

ఆరుతడి పంటలకైనా సాగునీరు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని, పల్నాడు జిల్లాలోని 17 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని దేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జీ జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఒక ప్రకటనలో బ్రహ్మారెడ్డి తెలిపారు. గత నెలలో నీటి పారుదల శాఖ మంత్రి జరిపిన సమీక్ష సమావేశంలో రైతులు మాగాణి వేసు కోవద్దని, ఆరుతడిపంటలు వేసుకోవాలని సూచించినట్లు గుర్తు చేశారు. రైతాంగం ఆరుతడి పంటలు వేసినట్లు వివరించారు.

తహశీల్దార్‌గా కుటుంబరావు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల నూతన తహశీల్దార్‌గా వై.కుటుంబరావు గురువారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్‌కు ఉప తహశీల్దార్ ఎస్. శ్యామలత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చక్రవర్తి, రాష్ట్ర వీఆర్వోల సంఘం ఉప ప్రధానకార్యదర్శి కెఎ చారి, అభినందనలు తెలిపారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు.

ఆహారం పంపిణీలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

వినుకొండ నియోజకవర్గంలో పర్యటించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి

ప్రజాశక్తి - వినుకొండ

పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తోందని , ఆహారం పంపిణీ పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర ఫుడ్ కమి షన్ చైర్మన్ సిహెచ్. ప్రతాపరెడ్డి హెచ్చ రించారు. రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ గురు వారం వినుకొండ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా శావల్యాపురం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి పిల్లలని అడిగి వివరాలు తెలుసుకున్నారు. గంట వారి పాలెంలోని అంగన్వాడి కేంద్రంలో ఆహార ఉత్పత్తులను పరిశీ లించారు. వినుకొండ మండలం వెంకు పాలెం రైస్ కేంద్రాన్ని పరిశీలించిన ఆయన అనంతరం బొల్లాపల్లి మండలం సరికొండపాలెం మండలంలో పర్య టించారు. మండలంలోని మూగ చింతల పాలెంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న 51 నంబర్ అంగన్వాడి సెంటర్‌లో పరి శీలించగా వంటకు ఉపయోగించే కంది పప్పు పాడైపోయి, పురుగు పట్టడం, అలాగే నూనె ప్యాకెట్లు కూడా గత సంవత్సరం క్రితమే పాడైపోయినట్లు అధికారులు గుర్తించారు. దీంతో చైర్మన్ అసహనం వ్యక్తం చేస్తూ సదరు వస్తువులను స్వాధీనం చేసుకొని పరీక్షకు పంపించాల్సిందిగా ఫుడ్ సేఫ్టీ అధికారికి ఆదేశాలు చేశారు. అలాగే సెంటరు కు సంబంధించిన సూపర్వైజర్ శ్రీదేవి రికార్డును పరిశీలించగా, ఆమె గత మార్చి నుండి సెంటర్‌కు రాకపోవడాన్ని గుర్తించిన ప్రతాపరెడ్డి, ఆమెను తక్షణం విధుల నుండి తొలగించేందుకు సంబం ధిత అధికారులకు సిఫార్సు చేశారు. శ్రీదేవి నిర్వహణలోని మరో సెంటర్ నాయుడుపాలెం లోని అంగన్వాడి సెం టర్‌లో కూడా నూనె ప్యాకెట్లు గడువుతీరి ఉన్నట్లు గుర్తించిన ఆయన మండి పడ్డారు. మూగచింతలపాలెంలోని 51 నంబరు అంగన్వాడి కేంద్రం పక్కన ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థులకు పంపిణీ చేసే చిక్కీలు గత ఏడాది కాలం నాటివని గుర్తించి ప్రధానో పాధ్యాయురాలు షర్మిలపై మండిపడ్డారు. దీనిపై వివరణ కోరుతూ ప్రిన్సిపల్ సభ్యులకు మెమో అందజేయాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. వెల్లటూరు ఎస్సీ కాలనీ లోగల 76వ నంబర్ అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లల హాజరు పై అసంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం ఆరుగురు మాత్రమే హాజరవ్వటంపై సూపర్వైజర్ పద్మజారాణిని ప్రశ్నించారు. అంగన్వాడి కేంద్రంలో ఫ్యాన్ కొనుగోలు నిమిత్తం రూ.2000 అందజేశారు. సీతారాంపురం తండా అంగన్వాడి కేంద్రంలో బాత్రూం సౌకర్యం తో పాటు చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సర్పంచ్ కోరారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. వినుకొండ మండలం పరిధిలోని వెంకుపాలెంలోని ప్రజాపంపిణీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ సరఫరాకు మించి అత్యధికంగా బియ్యం బ్యాగులు ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి బాలుర హాస్టల్‌లో విద్యార్థులకు ఆహార పదార్థాలు తక్కువ మోతాదులో ఇవ్వడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీల్లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ పి.సురేష్ డిఎస్ఓ పద్మశ్రీ పిడి మాణిక్యరావు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ వరలక్ష్మి, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మీనారాయణ, సిడిపిఓ అనురాధ, వినుకొండ ఎంఈఓ సయ్యద్ ఎమ్మార్వో బి కిరణ్ కుమార్,, బొల్లాపల్లి ఎంఈఓ పార్వతి పాల్గొన్నారు.

రైతులకు శనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - క్రోసూరు

రబీ సీజన్-2023 కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రాయితీ పై అందిస్తున్న శనగ విత్తనాలను ఎంపీపీ పెరుమాళ్ళపల్లి, కోటయ్య ఊటుకూరు గ్రామంలోని రైతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రైతుల కోసం. అనేక సంక్షేమ కార్యక్రమాలు. చేపట్టిందని, ప్రతి రైతుకు పెట్టుబడి సాయం ప్రతి సంవత్సరం రూ. 13,500 వారి బ్యాంక్ అకౌంట్ కు జమ చేస్తున్నారని, కౌలు రైతులను గుర్తించి వారికి కూడా రైతు భరోసా పథకం వర్తింపజేస్తున్నారని, ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పంపిణీ చేస్తున్నారని, పంట నష్ట పరిహారం, ఉచిత పంటల బీమా వంటివి అనేక కార్యక్రమాలు అనులు చేస్తున్నారని తెలిపారు. అనంతరం క్రోసూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వి.హనుమంతు రావు మాట్లాడారు.

ప్రజాశక్తి
7
గుంటూరు జిల్లా
శుక్రవారం 3 నవంబర్ 2023

8న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

పెదనందిపాడు సమావేశంలో నాయకులు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) నిరంతరం పోరాడుతుందని జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం 8న నిర్వహించే బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు పెదనందిపాడులోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న నిరుద్యోగ పరిష్కారానికి పరిశ్రమల ఏర్పాటు, ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ అవసరమన్నారు. ఇదే జరగకుంటే ఇప్పుడు చదువుతున్న విద్యార్థులు కూడా భవిష్యత్‌లో నిరుద్యోగులుగా మారతారని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎల్.అర్జున్, ఉపాధ్యక్షులుగా వి.రమేష్, జి.అభి, కార్యదర్శిగా ఎ.యశ్వంత్, సహాయ కార్యదర్శులుగా రమేష్, మహబూబ్ సుభాని ఎన్నికయ్యారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె సమీర్, భరత్‌చంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ, నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు వాల్‌పోస్టర్లను స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాసర్‌జీ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చైతన్య, ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ కార్యదర్శి మున్నా మాట్లాడుతూ అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకుల 32 మంది ప్రాణ త్యాగాలతో, వామపక్ష ఎమ్మెల్యేల, ఎంపీల పదవి త్యాగంతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులకు చేరుతుందని చెప్పారు. ఈ సందర్భంగా అన్ని విద్యార్థి, యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు నవంబర్ 8వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు చెప్పారు. రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు అమలు చేయలేదని, ఇది అమలైతే లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు. విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించి రాష్ట్రానికి అన్యాయం చేస్తుంటే బిజెపి నాయకులు ఎందుకు అడగడం లేదని అన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పెద్దలు నిద్ర నటిస్తున్నారని, రాష్ట్ర ప్రయోజనాల కంటే ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువయ్యాయని విమర్శించారు. కడప ఉక్కు ఫ్యాక్టరీకి సిఎం రెండుసార్లు శంకుస్థాపన చేసినా పురోగతి లేదన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టే ఉద్యమాల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సాత్విక్, ఎఐఎస్ఎఫ్ నాయకులు ఎం.అభిషేక్, వై.శివగోపి, భార్గవ్, హనోక్‌బాబు, అజయ్, ఎం.సతీష్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిరంతర కృషి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్ : గ్రామ సీమల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండలంలోని నండూరులో రూ.44 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎ.నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రూ.80 లక్షలతో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినికులు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెలాఖరులో పొన్నూరులో సామాజిక సాధికారయాత్ర నిర్వహిస్తామని, వైసిపి శ్రేణులు తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు వైసిపిలో చేరారు. అనంతరం కొత్తపేటలో రూ.20 లక్షలతో సిసి రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎఎంసి చైర్మన్ ఎ.వెంకటేశ్వరరావు, స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ డి.నారాయణరావు, సీనియర్ నాయకులు వి.శ్రీనివాసశర్మ, బి.రంగారావు, చంటి పాల్గొన్నారు.

తెనాలిలో నేడు 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-తెనాలి: ప్రజాసమస్యల సత్వర పరిష్కారం నిమిత్తం ప్రభుత్వం రూపొందించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు తెలిపారు. జిల్లా స్థాయి అధికారులతో పాటు, వివిధ విభాగాల మండల స్థాయి అధికారులు కూడా పాల్గొనే కార్యక్రమంలో అర్హులై ఉండి లబ్ధి పొందని ప్రజలు వారి సమస్యను అధికారుల దృష్టికి తేవాలని ఆయన కోరారు.

కరువు మండలాలుగా గుర్తించని ప్రభుత్వం

ప్రజాశక్తి-దుగ్గిరాల

పంట పొలాలకు సాగినీరు అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 13 మండలాలను మాత్రమే ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిందని చెప్పారు. దుగ్గిరాల ప్రాంతంలోని హైలెవెల్ ఛానల్ కింద సాగవుతున్న దుగ్గిరాల, పొన్నూరు, పెదకాకాని మండలాల్లోని పొలాలకు సాగునీరు అందకున్నా కరువు మండలాలుగా ప్రకటించలేదని చెప్పారు. పట్టిసీమ నుండి 26 పంపుల్లో 17 పంపుల నుండి మాత్రమే కృష్ణా నదికి నీరు వస్తున్నాయన్నారు. ప్రభుత్వం ధాన్యానికి ఇటీవల మద్దతు ధర ప్రకటించగా 'ఎ' గ్రేడ్ రకానికి రూ.2200, 'బి' గ్రేడ్ రకానికి రూ.2018 పేర్కొందని తెలిపారు. అయితే ప్రస్తుతం 75 కిలోల బస్తా రూ.2600 నుండి రూ.2800 వరకూ పలుకుతోందని, ఈ

సమావేశంలో మాట్లాడుతున్న శివశంకరరావు

నేపథ్యంలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు మద్దతు ధరను సి ప్లస్ 2గా ఇవ్వాలని కోరారు. ధాన్యానికి మరో రూ.500 మద్దతు ధర పెంచాలని కోరారు. సమావేశంలో నాయకులు జె.బాలరాజు, వై.బ్రహ్మేశ్వరరావు, బి.అమ్మిరెడ్డి, ఎన్.యోగేశ్వరరావు, జి.యోహాను, కె.కోటయ్య పాల్గొన్నారు.

కెఎల్‌యు విద్యార్థినికి జపాన్ కంపెనీలో ఉద్యోగం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఎంసిఎ విద్యార్థిని బండి నవనీత జపాన్‌కు చెందిన హ్యూమన్ రెసోసియే కంపెనీలో రూ.24 లక్షల వార్షిక జీతంతో ఉద్యోగం సాధించినట్లు యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ గురువారం తెలిపారు. నవనీత డిగ్రీలో కామర్స్ బ్యాక్ గ్రౌండ్ కలిగి ఉన్నా గతేడాదిలో డేటా సైన్స్, ఫుల్ స్టాక్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ వంటి నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ఈ ఉద్యోగం సాధించగలిగినట్లు చెప్పారు. ఎంసిఎ విభాగంలో మొట్టమొదటి అంతర్జాతీయ ప్లేసెమెంట్ సాధించిన నవనీతను సైన్స్ కళాశాలల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్రమణ్యం అభినందించారు. విద్యార్థులకు మొదటి సెమిస్టర్ నుండే ప్లేస్‌మెంట్ శిక్షణివ్వడం ద్వారా, ఇంటర్న్‌షిప్, వర్క్‌షాప్‌ల ద్వారా అనేక

నవనీతను అభినందిస్తున్న విసి డాక్టర్ పార్థసారదివర్మ, ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రమణ్యం తదితరులు

ప్రాజెక్ట్స్ చేయించడం వల్ల ఇది సాధ్యమైందన్నారు. నవనీతను ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్స్ విభాగాధిపతి, ప్లేసెమెంట్ కో-ఆర్డినేటర్లు అభినందించారు.

నిర్బంధాలకోర్చి పోరాడిన బూసిరెడ్డి, సాంబశివరావు

ప్రజాశక్తి - తాడేపల్లి

పేదల కోసం ఉయ్యూరు బూసిరెడ్డి, ఈమని సాంబశివరావు కడవరకూ పోరాడారని సిపిఎం నాయకులు నివాళులర్పించారు. ఉండవల్లిలోని సిపిఎం కార్యాలయంలో గురువారం నిర్వహించిన వర్ధంతి సభల్లో బూసిరెడ్డి, సాంబశివరావు చిత్రపటాలకు సీనియర్ నాయకులు జొన్న శివశంకర్‌రావు, ఈమని రామారావు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సంద్భంగా నాయకులు సిహెచ్ సుందరరావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రవి, శివశంకర్‌రావు, రామారావు మాట్లాడారు. తీవ్రమైన

బూసిరెడ్డి, సాంబశివరావు చిత్రపటాలకు పూలమాలలేసి నివాళు లర్పిస్తున్న సిపిఎం నాయకులు

నిర్బంధాలను సైతం ఎదుర్కొని తాడేపల్లి, ఉండవల్లి ప్రాంతంలో సిపిఎం అభ్యున్నతికి బూసిరెడ్డి, సాంబశివరావు కృషి చేశారన్నారు. కరువు కాలంలో సిపిఎం పిలుపుమేరకు ధాన్యాన్ని మర వేయించి ఒక రూపాయికి కిలో బియ్యాన్ని ప్రజలకు అందజేశారని, బలహీన వర్గాలపై పెత్తందారులు దాడులకు యత్నిస్తే పేదలకు అండగా నిలిచారని చెప్పారు. వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కె.జగదీశ్వర్‌రెడ్డి, టి.బక్కిరెడ్డి, ఎర్రపీరు, పార్థసారథి, రాఘవయ్య, పి.రాఘవులు, శివయ్య, వెంకటనారాయణ, మేరీ, సామేలు, రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కొత్త గిరిధర్

విద్యార్థుల నుండే మార్పు మొదలవ్వాలి

ప్రజాశక్తి-దుగ్గిరాల

సమాజంలో మార్పు విద్యార్థుల నుండే ప్రారంభం అవ్వాలని, విద్యార్థులకు ఈ విషయమై చైతన్యవంతం చేయటం చాలా స్ఫూర్తిదాయకమని స్థానిక కొత్త రఘురామయ్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొత్త గిరిధర్ అన్నారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా స్థానిక హెచ్‌పి గ్యాస్ డీలర్ ఇన్సాన్ గ్యాస్ ఏజెన్సీస్ గురువారం కళాశాలలో అవినీతి నిరోధకతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రగతికి ప్రధాన అవరోధంగా అవినీతి మారిందని చెప్పారు. దీని నిర్మూలనకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్యాస్ ఏజెన్సీస్ అధినేత గద్దె శ్రీనివాస్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలన గురించి సమాజంలో విద్యార్థుల పాత్ర గురించి ప్రస్తావించారు. విద్యార్థి దశలో అవినీతిపై ఏ విధంగా పోరాడాలో చెప్పారు. ఇదే అంశంపై స్థానిక బాలికల హైస్కూల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాఘవరెడ్డి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఘంటసాల శ్రీనివాసరావు

ఎంటిఎంసి పరిధిలో ఉద్యోగులకు 16 శాతం హెచ్‌ఆర్‌ఎపై హర్షం

ప్రజాశక్తి-గుంటూరు

ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ 16 శాతం హెచ్‌ఆర్‌ఎ అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వటంపై ఎపిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఎన్‌జిఒ హోంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెచ్‌ఆర్‌ఎ పెంపునకు సహకరించిన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, కె.వి.శివారెడ్డి, ప్రభుత్వ సలహాదారు ఎన్.చంద్రశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వెంకటరెడ్డి, సంయుక్త కార్యదర్శి కె.శ్రీనివాసరావు, మహిళా సంయుక్త కార్యదర్శి కె.శివజ్యోతి, గుంటూరు నగర అధ్యక్షులు ఎస్‌పిఎస్ మూర్తి పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభకు సభకు తరలిరండి

ప్రజాశక్తి - తుళ్లూరు

ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెల 11న హైదరాబాద్ పేరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు తరలిరావాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు చిలకా కిరణ్ మాదిగ కోరారు. తుళ్లూరులో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారధ్యంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని చెప్పారు. విశ్వరూప మహాసభకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా వస్తున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో నాయకులు పి.రాజారావు మాదిగ, పి.థామస్ మాదిగ, ఎం.జ్యోజి మాదిగ, వై.జ్యోతి మాదిగ పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు నేటితో ముగియనున్న గడువు

బ్యానర్, పోస్టర్లు ప్రదర్శిస్తున్న ఓపెన్ స్కూల్ సొసైటీ సిబ్బంది

ప్రజాశక్తి-గుంటూరు

ఏపీ ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్ కోర్సులలో అపరాధ రుసుం లేకుండా దరఖాస్తునకు నేటితో గడువు ముగుస్తుందని, కావున అభ్యర్థులు వినియోగించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ కోరారు. అర్హత కలిగిన అభ్యర్థులు www.apopen-school.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొని, దగ్గరలోని ఓపెన్ స్కూల్ సెంటర్‌కు వెళ్లి ఒరిజినల్ సర్టిఫికెట్లు సమర్పించి, ఫీజు చెల్లించి ప్రవేశం పొందాలని తెలిపారు. పదో తరగతితో ప్రవేశానికి అభ్యర్థులకు 2023 ఆగస్టు 31 నాటికి 14 ఏళ్ల వయస్సు ఉండాలన్నారు. అడ్మిషన్లకు రికార్డు షీటుగానీ, టిసితో పాటు అభ్యర్థి ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్, తండ్రి/తల్లి ఆధార్‌కార్డు, సామాజిక తరగతి ధ్రువీకరణ పత్రాలు ఉండాలన్నారు. ఎటువంటి విద్యార్హతా లేకున్నా జనన ధ్రువీకరణ పత్రంతోపాటు స్వీయ ధ్రువీకరణతో నేరుగా అడ్మిషన్ పొందవచ్చన్నారు. ఇంటర్‌లో ప్రవేశానికి పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. టెన్త్ పాస్ సర్టిఫికెట్‌తోపాటు, అభ్యర్థి ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్, తల్లి/తండ్రి ఆధార్ కార్డు, కులధ్రువీకరణ పత్రాలు పొందుపరచాలని తెలిపారు.

జిజిహెచ్ ఫీజు బాక్సుల్లో మంటలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లోని గైనిక్ వార్డు వద్ద గురువారం విదుద్ఘాతంతో మంటలు వచ్చాయి. సెక్యూరిటీ సిబ్బంది వెంటనే యంత్రాలను తెచ్చి మంటలను అదుపు చేశారు. దీంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ప్రమాద సమయంలో రోగులు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ వార్డుల తనిఖీకి వెళ్తున్న సమయంలో ప్రమాదం వాటిల్లగా ఆయన సిబ్బందిని అప్రమత్తం చేశారు.

తొలిరోజు నుండే ఎమ్మెల్యే నుండి అవమానాలు

- ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ ప్రొటోకాల్ పాటించరు.. ప్రాధాన్యమివ్వరు..
- ఎమ్మెల్యే, జిల్లా నాయకుల దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యం చేశారు
- నరసరావుపేట మార్కెట్ యార్డు చైర్మన్ పదవికి హనీఫ్ రాజీనామా
- నిలువరించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలం?

రాజీనామా లేఖనుచూపుతున్న హనీఫ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మార్కెట్ యార్డ్ చైర్మన్ అయిన తనకు ప్రోటోకాల్ ప్రకారం ప్రాధాన్యతేమీ ఇవ్వడం లేదని నరసరావుపేట మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్ఎ హనీఫ్ అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల శిలాఫలకాల్లో, బ్యానర్లలో తన పేరు, ఫొటో ఎక్కడ లేకుండా చేస్తున్నారని చెప్పారు. వీటిపట్ల మనస్థాపానికి గురైన తాను తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు మార్కెట్ యార్డు కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. యార్డ్ చైర్మన్‌గా 2020లో ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజు నుండే ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అవమానాలు ఎదురయ్యాయని, ఈ విషయాన్ని ఎమ్మెల్యేతోపాటు జిల్లా నాయకుల దృష్టికీ తాను ఎప్పటికప్పుడు తీసుకెళ్లినా వారు నిర్లక్ష్యంగానే వ్యవహరించారని ఆవేదన వ్యక్తంచేశారు. అయినా తాను చిత్తశుద్ధితో పదవిని నిర్వహించానని అన్నారు. పేరుతకు తాను చైర్మన్ అయినా ఎమ్మెల్యే కనుసన్నల్లో పని చేయాల్సి రావడం, ప్రాధాన్యం లేకపోవడంతో విసుగు చెందానని చెప్పారు. తన రాజీనామా లేఖను డిసిఎంఎస్ అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు. వైసిపి జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ విజయసాయిరెడ్డి ద్వారా తనకు వైసిపి పట్టణ అధ్యక్షునిగా పదవి వచ్చిందని, పార్టీకి విధేయంగానే పని చేస్తానని అన్నారు. నరసరావుపేట నియోజకవర్గానికి పార్టీ ఏ అభ్యర్థిని నియమించినా గెలుపునకు తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. శ్రీనివాసరెడ్డినే మళ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే గెలుపునకు సహకరిస్తారా? అనే విలేకర్ల ప్రశ్నకు స్పష్టంగా సమాధానం ఇవ్వలేకపోయారు.

కాగా ఈ ఏడాది చివర్లో మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కాలం ముగియనుంది. హనీఫ్ రాజీనామాను ఆపేందుకు గురువారం ఉదయమే పట్టణంలోని ఓ ప్రముఖ నాయకుని ఇంట్లో ఎమ్మెల్యేతోపాటు రొంపిచర్ల, నరసరావుపేట మండలాల ముఖ్య నేతల సమావేశం జరిగినట్లు తెలిసింది. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో హనీఫ్ రాజీనామా చేస్తే పార్టీకి ఇబ్బందిగా మారుతుందనే ఉద్దేశంతో ఆయన రాజీనామాను ఆపడానికి ప్రయత్నించగా హనీఫ్ తిరస్కరించినట్లు తెలిసింది. ఎమ్మెల్యేతో తాను కలిసి పనిచేయలేనని హనీఫ్ స్పష్టం చేసినట్లు సమాచారం. రాజీనామా విషయంలో ఎమ్మెల్యేకు, మరో ముఖ్యనాయకునికి వాగ్వాదం జరిగిందని సమాచారం. ఇదిలా ఉండగా ఇదే తరహాలో ఇటీవల రొంపిచర్ల మండలం సంతగుడిపాడుకు చెందిన బత్తుల చిన్నమ్మాయి రొంపిచర్ల మార్కెట్ చైర్‌పర్సన్‌గా తన పదవికి రాజీనామా చేసి వారం రోజుల తర్వాత ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే.

రేపటి చేనేతల ప్రదర్శనపై ప్రచారం

ప్రజాశక్తి-మంగళగిరి

చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ పిలుపులో భాగంగా శనివారం చేపట్టే ఆందోళనలో చేనేత కార్మికులంతా భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు రత్నాల చెరువు, పాత మంగళగిరి, టిడ్కో ఇళ్లు, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో గురువారం ప్రచారం చేశారు. ప్రస్తుతం ఇస్తున్న మజూరి ఒప్పందం ఈనెల 19వ తారీకు ముగుస్తున్న కారణంగా మరల మజూరి పెంచుకోవాల్సి ఉందని చెప్పారు. ఈ రెండేళ్లలో నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, గ్యాస్ ధరలు భారీగా పెరిగాయన్నారు. దీనికి తగిన విధంగా మజూరి పెంచాలని

కోరారు. ఇందుకోసం శనివారం పాత మంగళగిరి కళ్యాణ మండపం వద్ద నుండి జరిగే ప్రదర్శనలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ పి.బాలకృష్ణ, నాయకులు ఆర్.పూర్ణచంద్రరావు, పి.నాగేశ్వరరావు, డి.రామారావు, వెంకట సుబ్బారావు, కె.కోటేశ్వరరావు, వి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఒత్తిడిని అధిగమించటంపై మలినేనిలో సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో రోటరీ క్లబ్ గుంటూరు, రోటరీ క్లబ్ గుంటూరు సెంటినియల్ సహకారంతో యూత్ స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి సిఐడి ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్పీ కెజివి సరిత ముఖ్యవక్తగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు ప్రస్తుత సమాజంలో వివిధ కారణాలతో విపరీతమైన ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ఒత్తిడి నుండి బయటకు రావటానికి మెలకువలను వివరించారు. కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ గుంటూరు ప్రెసిడెంట్

మాట్లాడుతున్న కెజివి సరిత

కె.భాస్కరరావు, సెక్రెటరీ చెరుకూరి శ్రీనివాసరావు, ట్రెజరర్ కె.బి.వి.ప్రసాద్, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినియల్ ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు, సెక్రెటరీ మండవ ఎస్.రాజగోపాల్, ట్రెజరర్ వి.శ్రవంత్ పర్యవేక్షించారు.

అంకినీడు స్ట్రోక్ సెంటర్ బృందం

లలిత హాస్పిటల్‌కు జాతీయ అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

లలిత హాస్పిటల్స్‌కు చెందిన అంకినీడు స్ట్రోక్ సెంటర్, వాయిస్ ఆఫ్ హెల్త్ కేర్, స్ట్రోక్ ఇన్నోవేషన్, ఎక్సలెన్స్ అవార్డుల నుండి 'బెస్ట్ కాంప్రెహెన్సివ్ స్ట్రోక్ సెంటర్' విభాగంలో మరో జాతీయ అవార్డును సాధించిందని హెచ్‌ఒడి డిపార్ట్‌మెంట్ ఆఫ్ న్యూరోసైన్సెస్ అంకినీడు స్ట్రోక్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ పి.విజయ గురువారం తెలిపారు. అక్టోబర్ 27న అహ్మదాబాద్‌లోని తాజ్ స్కైలైన్‌లో జరిగిన స్ట్రోక్ కాన్క్లేవ్ కాన్ఫరెన్స్-2023లో గుజరాత్ ఆరోగ్య మంత్రి రుషికేష్ పటేల్ నుండి లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డీన్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు ఈ ట్రోఫీని అందుకున్నారని తెలిపారు. బెస్ట్ కాంప్రెహెన్సివ్ స్ట్రోక్ సెంటర్ అంటే అన్ని రకాల బ్రెయిన్ స్ట్రోక్స్ (పక్షవాతం)కు ఉత్తమ చికిత్సలు అందిస్తూ ముఖ్యంగా తీవ్రమైన పక్షవాతాలను సకాలంలో థ్రోంబెక్టమీ థెరపీ, స్ట్రోక్‌పై శాస్త్రీయ పరిశోధనలు చేయటం అని డాక్టర్ విజయ వివరించారు. తమ హాస్పిటల్‌లో 24/7 స్ట్రోక్ టీమ్‌తో పాటు నలుగురు న్యూరాలజిస్ట్‌లు, ఇద్దరు న్యూరో సర్జన్లు, ఇన్‌హౌస్ 128 సిటీ సిటి స్కాన్, 1.5 టిఎంఆర్‌ఐ, పక్షవాత చికిత్సల కోసం ప్రత్యేక న్యూరో క్యాథ్ ల్యాబ్ కలిగి ఉన్నాయని లలితా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.వి.రాఘవశర్మ తెలిపారు. ఈ సంవత్సరంలోనే అంకినీడు స్ట్రోక్ సెంటర్‌కు క్యూఎఐ (ఐఎస్‌క్యూయుఎ అనుబంధ సంస్థ) నుండి దేశంలోనే మొట్టమొదటి అడ్వాన్స్డ్ స్ట్రోక్ సెంటర్‌గా గుర్తింపు పొందిందని గుర్తు చేశారు.

'రాజధాని' సమస్యలపై కేబినెట్‌లో చర్చించాలి : సిపిఎం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శుక్రవారం జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి పరిష్కరించాలని సిపిఎం కోరింది. ఈ మేరకు ఆ పార్టీ రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. రాజధాని రైతులకు మే నెలలో చెల్లించాల్సిన వార్షిక కౌలు నవంబర్ వచ్చినా చెల్లించలేదని, రాజధాని పేదలకు సామాజిక పింఛనును రూ 2,500 నుంచి రూ 5 వేలకు పెంచకపోవడం, పనులు కోల్పోయిన కూలీలకు ఉపాధి చూపించే విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు, రాజధాని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్‌లోకి తీసుకుని పని భద్రత కల్పించాలని, రూ.15 వేల జీతం రూ.6 వేలు మెడికల్ అలవెన్స్ కలిపి రూ.21 వేలు ఇవ్వాలని కోరారు. రాజధానిలో నిలిచిపోయిన రోడ్లు, భవన నిర్మాణాలు చేపట్టకపోవడం రాజధాని ప్రజల పట్ల ప్రభుత్వం కక్షపూరిత చర్యలకు నిదర్శనమని విమర్శించారు. ఈ సమస్యలన్నింటిపైనా ప్రస్తుత క్యాబినెట్ సమావేశంలోనైనా పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని రవి కోరారు.

పన్ను బకాయిలు వసూళ్లపై దృష్టి పెట్టాలి

గుంటూరు నగర ఇన్‌ఛార్జి కమిషనర్ భాస్కర్

ప్రజాశక్తి-గుంటూరు

జిఎంసికి రావాల్సిన నీటి మీటర్ల చార్జీలు, కుళాయి చార్జీల బకాయిలను వసూలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నగర ఇన్‌ఛార్జి కమిషనర్ పివికె.భాస్కర్ తెలిపారు. గురువారం జిఎంసి కౌన్సిల్ హాల్లో నీటి మీటర్ల చార్జీల వసూళ్ళపై ఆర్‌ఒ, ఆర్‌ఐలు, డిఇఇలు, ఎఇలు, ఎమినిటి, అడ్మిన్ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి పన్ను సుమారు రూ.55 కోట్ల బకాయిలు ఉండగా ఇప్పటి వరకు సుమారు రూ.7 కోట్లు మాత్రమే వసూలైందన్నారు. బకాయిల వసూళ్లలో ఎమినిటి, అడ్మిన్ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ఎమినిటీ కార్యదర్శులు తమ సచివాలయం పరిధిలోని బకాయిల జాబితాను డౌన్‌లోడ్ చేసుకొని, అడ్మిన్ కార్యదర్శుల సహకారంతో వసూళ్లు చేయాలని ఆదేశించారు. కొన్ని సచివాలయాల పరిధిలో మొండి బకాయిలున్న వారి జాబితా తీసుకొని, బకాయిదార్లకు తెలియచేయాలని, స్పందించని వారికి కుళాయి తొలగింపునకు రెడ్ నోటీసులు జారీ చేయాలని అన్నారు. డిఈఈలు, ఆర్‌ఓలతో సమన్వయం చేసుకొని బకాయి వసూళ్లు చేయాలని, బకాయిలు చెల్లించని వారి ట్యాప్‌ల తొలగింపుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆస్తి పన్ను వసూళ్లపైనా దృష్టి పెట్టాలన్నారు. మార్చి వరకు వేచి చూడకుండ ఈ నెల నుండే వసూళ్లకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో ఇన్‌ఛార్జి అదనపు కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకటకృష్ణయ్య, ఆర్.ఓ.లు బాలాజీ బాష, రెహమాన్, సాంబశివరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కమిషర్ భాస్కర్